కథ

'ఠంగ్'మన్న గడియారం మోతతో ఉలిక్కిపడి గడియారం వంక చూశాను.

ఆరు.... !

అంటే తను ఉదయం పదిగంటలనుంచీ ఇలా ఆలోచిస్తూ కూర్చుందన్నమాట. నిస్సత్తువగా లేచి పెరట్లోకి నడిచాను.

ఉదయం జరిగిన సంఘటన గుర్తొస్తున్నకొద్దీ భయంతో కంపించిపోతున్నాయి మనశ్శరీరాలు. మొద్దుబారిపోతోంది మనసు. ఆలోచనా రహితంగా. ఎక్కడలేని నిరాశ, నిస్పృహ, స్తబ్దత ఆవరించేస్తోంది మనసుని.


మందుల వాసన ముక్కుపుటాలకు సోకుతుండగా మగతగా నీరసంగా కళ్ళు తెరిచాను. నిస్సత్తువగా వాలిపోతున్న కనురెప్పల్ని పైకెత్తి గదంతా కలియజూసాను. నా బెడ్‌కి కొద్ది దూరంలో ఊగుతున్న ఉయ్యాలని చూడగానే పాపని చూడాలనే ఆరాటంతో తహతహలాడింది నా మనసు.

ఎవ్వరూ లేరు గదిలో. పిలవాలంటే ఓపిక చాలటం లేదు. ఎవరైనా తొందరగా రారేం నా పాపనీ నాకు చూపించటానికి......!! ఇంతకీ, తనకు పాప పుట్టిందా? బాబు పుట్టాడా? పాపని ఎత్తుకుని హృదయానికి హత్తుకోవాలని..... గుప్పెళ్ళు మూసుకునుండే చిన్ని చిన్ని చేతులని, ముద్దొచ్చే తెల్లని బుగ్గల్ని చక్రాల్లాంటి కళ్ళని, పట్టుకుచ్చు లాంటి జుత్తుని నిమరాలని, తాకాలని, ముద్దాడాలని కొట్టుకుంటుంది నా తల్లి హృదయం. ఎవ్వరూ రారేంటి.....? నా పింకీని నాకు చూపించటానికి.

ఇంతలో గోడ ప్రక్కగా మాటలు వినిపించాయి ఎవరివో గునగునగా మెల్లమెల్లగా. నా ప్రమేయం లేకుండానే వినటం మొదలెట్టాయి నా చెవులు.


"అదేమిటీ.....! పాపని ఎక్కడికి తీసుకెళ్ళిపోతున్నారు మీరప్పుడే? అది నర్స్ గొంతేమో ఆందోళనగా విన్పించింది.

సిస్టర్..... ప్లీజ్.... మీరు నాకో చిన్న సహాయం చెయ్యాలి. పాపని ఎవరికైనా ఇచ్చేయటంగానీ... ఎక్కడైన పారేయటం గానీ చెయ్యండి. మా ఆవిడకి ఆడపిల్లలంటే ఇష్టం లేదు. ఆవిడకి స్పృహ వచ్చేసరికి ఆడపిల్ల పుట్టిందని తెలిస్తే, ఆ షాక్‌కి ఆవిడ తట్టుకోలేదు.



# ఆడపిల్ల

ఎన్. రాజేశ్వరి



"మీ పిల్లలు ఇద్దరూ ఒకరు రాజకీయ రంగంలోను మరొకరు చలనచిత్ర రంగంలోనూ ఉన్నత శిఖరాలు అధిరోహించారు కదా! వారి అభివృద్ధి వెనుక తండ్రిగా మీ కృషి ఏమిటో కాస్తచెప్తారా?'' అడిగాడు విలేఖరి.

'కృషి లేదు ఏమిలేదు. చిన్నప్పటి నుంచి బూతులు తిట్టుకొంటూ, బూతు పాటలుపాడు కొంటూ తిరిగే వారు. వారి భవిష్యత్తు ఏమిటో అని ఒకటే దిగలుగా ఉండేది' అన్నాడు ఆ నిజాయితే వరుడు.

రవిచంద్ర ఈమని

ప్లీజ్..... ఈ సహాయం చెయ్యండి. ఆవిడకి మెలకువ వచ్చేసరికి మృత శిశువు పుట్టిందని అబద్ధం చెప్పి.... ఆవిడ ప్రాణాలు కాపాడండి ప్లీజ్.... ఎవ్వరికీ తెలియ కుండా ఈ రహస్యం కాపాడండి. ఇదిగో.... ఈ 500 రూపాయలు తీసుకోండి..... కంగారుగా వినిపిస్తున్న ఆ గొంతు మోహన్‌దిగా గుర్తించేసరికి

ఎవరో వాడైన బాకుని గుండెల్లో దించుతున్నట్టుగా విలవిల్లాడింది నా మనసు. ఎంత నయవంచకుడు... ఎంత క్రూరుడు.

కాపాడండి.... నా పాపని కాపాడండి. మూర్ఖులు, రాక్షసులు, పిశాచులు, కిరాతకులు, నీచులు, దుష్టులు నా పాపని తీసుకుపోతున్నారు కాపాడండి.... లేచి పరిగెత్తు కెళ్ళి నా పాపని వాళ్ళ బారినుంచి లాక్కుని నా గుండెల్లో దాచుకోవాలనుంది. అయ్యో....! లేవలేక పోతున్నానే. ఎవ్వరూ రావటం లేదు. ఎలా....? భగవంతుడా! నువ్వయినా కాపాడుతండ్రీ! నా పాపని... నా పింకీని... భయంతో నా గుండె దడదడ కొట్టుకుంటోంది.

నర్సు పాపని తీసుకెళ్ళి ఏం చేస్తుంది...? ఏ పెంటకుప్ప మీదయినా పడేస్తుందేమో...? చీకటికి పాప భయంతో ఏడుస్తుందేమో.....? పాప ఏడుపు విని ఒక వేళ.... ఏ కుక్కలయినా... పాపని....!!

నో....

నో.... అలా జరగటానికి వీల్లేదు....

తుళ్ళిపడి లేచి కూర్చున్నాను. భయం వల్ల వళ్ళంతా చెమటతో తడిసి పోయింది. కాళ్ళు చేతులు భయంతో గజగజ వణికిపోతున్నాయి. గుండె దడదడా కొట్టుకుంటోంది. నాలుక పిడచ కట్టుకుపోయింది. గొంతు తడారిపోయింది. భయంతో ఒంట్లో నరాలన్నీ లుంగ చుట్టుకుపోయాయి.

అప్రయత్నంగా పొట్టమీద చెయ్యేసి తడుముకున్నాను. ప్రక్కకి తిరిగి చూశాను. గుర్రుపెట్టి నిద్రపోతున్న మోహన్‌ని చూస్తే ఒళ్ళు జల్దరించిందొక్కసారి.

కూజాలోని ఓ నాలుగు గ్లాసుల నీళ్ళు తాగిన తర్వాత గాని మనసు కుదుటపడి అది 'కల' అన్న నమ్మకం కలగలేదు నాకు.

భయంతో దడదడ కొట్టుకుంటున్న గుండెలతో, మొద్దుబారిన మనసుతో కర్తవ్య మూఢురాలిగా చాలాసేపు కూర్చుండి పోయాను. తిరుగుతున్న ఫ్యాను రెక్కల చప్పుడు, నడుస్తున్న గడియారపు ధ్వని చాలా భయంకరంగా వినిపిస్తున్నాయి నిశ్శబ్దాన్ని చీల్చుతూ.

అలా చాలాసేపు కూర్చున్న నేను ఓ నిర్ణయంతో లేచి నిల్చున్నాను.

ఇన్నాళ్ళూ నా కడుపులో భద్రంగా దాచిన నా చిన్నారిని ఇకముందు కూడా ఈ క్రూరమృగాల బారి నుంచి కాపాడుకోవాలి.

చిన్నప్పట్నుంచీ మగవాడి అధికారం క్రింద నలిగిపోయి వాడి చేతిలో ఓడిపోయి, వాడి దౌర్జన్యానికి బలయిపోయి పరాజితగా బ్రతికిన తను కూతురిని కాపాడుకోలేని ఓ తల్లిగా 'పరాజిత'గా మాత్రం బ్రతక్కూడదు. ఈ పురుషాధిక్యపు ప్రపంచంలో తన కాళ్ళమీద తను నిలబడగలిగేలా, తన వ్యక్తిత్వాన్ని నిలుపుకుని ఆత్మవిశ్వాసంతో, ఆత్మస్థయిర్యంతో బ్రతికేలా పెంచాలి తన కూతుర్ని. తనలా కుమిలిపోతున్న ఎంతోమంది తల్లులకు తను తీసుకున్న నిర్ణయంతో తనో 'స్ఫూర్తి'గా నిలవాలి. ఇలా అనుకుంటుంటే... ప్రపంచాన్ని జయించినంత గర్వంగా, ఇంతవరకు చేయపడిన భయం అనుభవించిన బాధ అర్థం లేనివిగా తోచాయి నాకు.

పక్షుల కిలకిలా రావాలు నీకు తోడుగా ఉంటామని చేస్తున్న వాగ్దానాల్లా, చీకటిని చీల్చుకుని వడుతున్న వెలుగు రేఖలు నిన్ను కాపాడతామని చెబుతున్న ధైర్యవచనాల్లా, చల్లగా వీస్తున్న పిల్లగాలి నీతో నేస్తం కడతానని అందిస్తున్న స్నేహహస్తంలా అనిపిస్తుంటే... ఆ ఉషోదయ ప్రకృతిలోకి, విశాల ప్రపంచంలోకి ఆత్మ విశ్వాసంతో బ్రతకటానికి నడుస్తున్న నాకు, దూరంగా విన్పిస్తున్న గుడి గంటలు శుభ సంకేతంలా తోచాయి.

ఉదయం నుంచీ పడిన టెన్షన్ టెన్షన్ తగ్గటానికి స్నానం చెయ్యాలనిపించి బాత్ రూమ్ వైపు నడిచాను.

చన్నీళ్లతో ఓ గంటస్నానం చేసిన తర్వాత మనశ్శరీరాలొక్కసారిగ సేదతీరినట్లనిపించింది. డాబా మీదకి వెళ్ళి వెన్నెల్లోకి చూస్తూ నిల్చున్నారు.

భూదేవికి తెల్లని జలతారు వస్త్రాన్ని కప్పుతున్నట్టుగా కురుస్తుంది పుచ్చపువ్వులాంటి వెనల. చంద్రుని పట్టుకోవాలన్న ఆరాటంతో తమ ధవళ వర్ణంతో చంద్రుని కప్పేస్తున్నాయి. ఆకాశంలో అక్కడక్కడా మెరుస్తున్న తెల్లని మబ్బులు మళ్ళీ అంతలోనే చంద్రుని చల్లదనానికి తాళలేనట్లుగా తేలిపోతున్నాయి. వాటి ఆరాటాన్ని చూసి చంద్రుడు నవ్వుతున్నాడు తన బోసి నోటితో. ఏ సందేశాన్నో అందించటానికి పయనమవుతున్న రాయబారిలా చల్లగా స్పృశించి మెల్లగా సాగిపోతుంది పిల్లగాలి. గాలికి కదులుతున్న కొబ్బరాకుల ధ్వని వాటి మూగ భాషకు సంకేతంలా విన్పిస్తుంది మధురంగా.

ఎంతో ఉద్వేగంగా ఒడ్డుని తాకి వెనక్కి మరలే తరంగాల్లో, ఉదయం జరిగిన సంఘటన చుట్టూ పరిభ్రమిస్తున్న నా ఆలోచనలు నా గతంలోకి మళ్ళాయి...

ఓ మధ్యతరగతి తల్లిదండ్రులకు పెద్దాడపిల్లగా పుట్టిన తను కూడా అందరి మధ్య తరగతి ఆడపిల్లల్లాగానే, తండ్రి నిర్బంధంలో తన స్వేచ్ఛని బంధించేసుకుని, అన్నయ్య ఆధిపత్యంలో, హేళనలో తన ఇష్టాలనీ అభిలాషలనీ దాచేసుకుని, తల్లి నిరంకుశత్వంలో, తిరస్కారంలో తన అభిరుచులనీ, అభిప్రాయాలనీ, ఆశయాల్నీ వ్యక్తిత్వాన్నీ శాసించుకుని పెరిగింది.

ఊహ తెలియని వయసులో... ఆటలో అన్నయ్య మీద నెగ్గినపుడు పరిగెత్తుకెళ్ళి అమ్మతో చెబితే, ఓడిపోయి ఏడుస్తున్న అన్నయ్యని బుజ్జగిస్తున్న అమ్మ "చాల్లే! వాడితో నీకు పోటీ ఏమిటి'' ? అని కసిరినప్పుడు క్రితం రోజు అన్నయ్య తనమీద గెలిస్తే వాడికి చాక్లెట్‌పెట్టి మెచ్చుకున్న అమ్మ తన్నెందుకలా కసిరిందో అర్థం కాలేదు తనకి.

ఊహ తెలిసిన తర్వాత... ఓ రోజు... తనకి క్లాసులో ఫస్టు మార్కులొచ్చినపుడు, నాన్నగారికి చూపిస్తే తనకి బోల్డు బొమ్మలు, చాక్లెట్లు కొనిపెడతారన్న ఆశతో ఉత్సాహంగా పరిగెత్తుకొచ్చి గర్వంగా ప్రోగ్రెస్ కార్డుని చూపిస్తే... అన్నయ్యకి మంచి మార్కులొచ్చినప్పుడు పక్కింటి ఆంటీకి, అంకుల్‌కి ఇంకా వాళ్ల ఫ్రెండ్స్‌కి గర్వంగా చెప్పిన నాన్నగారు తనని కనీసం మెచ్చుకోను కూడా మెచ్చుకోనందుకు ఎంత చిన్నబుచ్చుకుందో తన చిన్ని మనసు.

పెద్దయిన తర్వాత...

తనకెంతో ఇంటరెస్టుండే 'క్రికెట్ కామెంట్రీ' వింటున్నప్పుడు, తనకెంతో ఇష్టమైన 'సిబాకా గీత్‌మాల' వింటున్నప్పుడు... అన్నయ్యకి క్రికెట్ కామెంట్రీ అంటే ఇష్టమని వాడేదో పెద్ద క్రికెట్ ప్లేయర్ అయిపోయినట్లే 'మా వాడికి క్రికెట్ అంటే చాలా ఇష్టమండీ కామెంట్రీ ఉంటే మరి భోజనం కూడా చెయ్యడు' అని గొప్పగా చెప్పే అమ్మ తనని మాత్రం... 'మగాడిలాగా నీకేంటి అలాంటి ఇంటరెస్టులు ? ఎప్పుడూ రేడియో పట్టుకుని'' అని కించపరిస్తే నీళ్ళు చల్లినట్లుగా తన ఉత్సాహం చల్లారిపోయినప్పుడు...

సాహిత్యంలో 'చలం'ని, 'తిలక్'ని చదవాలని, 'శరత్'తో మాట్లాడాలని, 'శ్రీశ్రీ'ని చూడాలనే తన ప్రగాఢమైన అభిలాష అన్నయ్య పనికిరాని పుస్తకాలన్నీ చదువుతున్నపుడు ఏమీ అనని నాన్నగారు తనని మాత్రం... 'ఎందుకలాంటి అడ్డమైన పుస్తకాలు చదవటం? వెధవ్వేషాలు వెయ్యటానికిగాక... ఏదో పనిపాటా చూసుకోకుండా...' అంటే గాలితీసేసిన బెలున్‌లా తన అభిలాష అణగారిపోయినప్పుడు...

మగాడిలా తనకి అభిప్రాయాలు, అభిరుచులు, ఇష్టాలు, వ్యక్తిత్వం, ఆత్మాభిమానం ఉండకూడదని, ఉంటే తన ఉనికిని చాటే వాటికి అస్థిత్వం కల్పించదీ పురుషాధిక్య సమాజం అని తెలిసి తనలో కలిగిన దుఃఖం, బాధ, అసహాయత, నిరాశ, నిస్పృహ, ఆవేదన దేన్నీ తాను అధిగమించలేకపోవటానికి కారణం, తనో ఆడపిల్ల అదీ మధ్య తరగతి ఆడపిల్ల కావటమే అని తెలుసుకోవటానికి చాలా రోజులు పట్టింది తనకి.

ఇంకా తనలో కుదుళ్ళు వాడని తన ఆశలు, కోరికలు, అభిరుచులు, తను చేసుకోబోయే వ్యక్తి కొద్దిగా నీరు పోస్తాడేమో... మళ్ళీ చిగురిద్దాం అని ఆశగా ఎదురు చూశాయి. కానీ...

పెళ్లయిన కొన్నేళ్ళకే తెలుసుకోగలిగింది. తండ్రి, అన్న, భర్త, అందరూ మగాడి రూపాంతరాలే' అని. వాళ్ళు పోషించే పాత్రల పేర్లే వేరుగానీ వాళ్ళ స్క్రిప్టుల్లో తేడా ఏమీ లేదని.

కాని... కాని.. ఇన్ని విధాల స్త్రీని శాసిస్తున్న ఈ మగవాడు చివరికి... 'ఆ' విషయంలో కూడా శాసించగ

లడని ఈరోజు ఉదయం 'ఆ' సంఘటన జరిగిన తరువాతగాని తెలుసుకోలేకపోయింది తను.

భుజం మీద చెయ్యివడేసరికి ఆలోచనల్లోంచి ఉలిక్కి పడి వెనుతిదిరిగాను. నవ్వుతూ నిల్చొని ఉన్న శ్రీవారిని చూసే సరికి అసహ్యమనిపించింది నాకు. 'ఇంత ప్రసన్నంగా ఎలా నవ్వగలుగుతున్నారీయన'...? 'ఏమీ జరగనంతమామూలుగా ఎలా తనకి మొహం చూపించగలిగారీయన... కోపంగా చెయయిఇ విదిల్చుకుని మరో వైపుకు తిరిగి నిల్చున్నాను.

'ఓహో...! ఉదయం జరిగిన సంఘటన గురించి నువ్వింకా మర్చిపోయినట్టు లేవు. నువ్వనవసరంగా ఆవేశపడుతున్నావుగానీ... ఆలోచిస్తే నువ్వే అర్థం చేసుకోగలవు నేను చెప్పిన విషయాన్ని' నీకోపంతో నాకేం పనిలేదు నన్నేం చెయ్యలేవు అన్నట్టుగా క్రిందికి వెళ్ళిపోయాడు మోహన్.

"హు... ఆలోచిస్తే తనకే అర్థమవుతుందట! ఆలోచించి ఇష్టమయితే చెయ్యటానికి లేకపోతే మానెయ్యటానికి ఇదేమన్నా వ్యాపారమా? లేక అదేమైన మార్కెట్లో దొరికే వస్తువా?" ఉదయం జరిగిన సంఘటనకి తనకి క్షమాపణ చెబుతానని "ఏదో అనాలోచింగా అనేసానని" ప్రాధేయపడి బ్రతిమాలి తనని ప్రసన్నం చేసుకుంటారని అనుకున్న తన ఆశ నిరాశ కాగా నిరాసక్తంగా క్రిందికి దిగాను.



"ఫలానా రచయిత నవల్సన్నీ తెలుగు వారి జీవితానికి అద్దం పట్టేలా ఉంటాయి ! ఎందువల్ల?"

"అతనికి బొత్తిగా ఇంగ్లీషు రాకపోవడం వల్ల !"

"?? !"

-గొంటు శ్రీనివాస్, కడిమి

క్రిందికి దిగిన తర్వాత కూడా మోహన్‌తో మాట్లాడాలనిపించలేదు నాకు. "నువ్వు మాట్లాడకపోతే నాకేం నష్టం లేదులే" అన్నంత నిర్లక్ష్యంగా తన స్నానం, బోజనం, వార్తలు చూడటం మొదలైన కార్యక్రమాలనింటినీ ముగించేసుకుంటున్న మోహన్, మగవాడి నిరంకుశత్వం మీద నాకేర్పడిన అసహ్యం, కంపరంతో మోహన్ వైపు చూడటానికి కూడా ఇష్టపడని నేను, అపరిచితుల్లా ఎవరి పనులు వారు ముగించేసుకుంటున్నాం.

నా ఆలోచనలనుంచి తేరుకుని, వంటిల్లు సర్దుకుని, మిగతా కార్యక్రమాలన్నింటినీ ముగించుకుని బెడ్ రూంలోకెళ్ళేసరికి మత్తుగా నిద్రపోతున్న మోహన్ కన్పించి ఆశ్చర్యపోయాను.

"ఇంత ప్రశాంతంగా ఎలా నిద్రపోగలుగుతున్నారీయన? ఏ విధమైన మమకారం, అభిమానం ఇతనిని స్పందింపజేయటం లేదెందుకని?"... తన పిచ్చిగాని అన్నింటినీ ఆలోచించే వాడయితే... అసలు ఆ విషయం తనతో ఎలా చెప్పగలిగి ఉండేవాడు?

ఆలోచిస్తూ కిటికీ దగ్గరికెళ్ళి బయటికి చూస్తూ నిల్చున్నాను. కుమ్మరి పురుగులా నా మెదడుని తొలిచేస్తున్న ఆలోచనలు ఉదయం జరిగిన సంఘటన మీదకి మళ్ళాయి మళ్ళీ.

"జానకీ... జానకీ... అద్దంలో చూసి క్రాఫనఇ సరిచేసుకుంటూ పిల్చాడు మోహన్.

"ఆ వస్తున్నా ఎందుకంతగట్టిగా అరుస్తారు? నాకేమైనా చెముడా ఏమిటి?" ముద్దుగా విసుక్కుంటూ వచ్చింది తను.

తన భుజాల చుట్టూచేతులు వేసి తన కళ్లలోకి చూస్తూ 'నీతో ఓ విషయం చెప్పాలోయ్' అన్నాడు మోహన్.

ఏమిటన్నట్టుగా కుతూహలంగా చూశాన్నేను ●

# ప్రాణాలు హరించే 'రాబిస్ రాక్షసి'



కుక్కకాటు లేదా 'రాబిస్ వ్యాధిద బహు ప్రమాదకరమైనదని, కుక్కకాటును నిర్లక్ష్యం చేయరాదని ఈమధ్య కాలంలో దినపత్రికలలో తరచూ ప్రకటనలు వస్తున్నాయి. అయితే కుక్కకాటు ప్రాణాంతకమైనదా? కుక్క కరిస్తే ఏం చేయాలి? అన్న విషయాలు సామాన్యులకు తెలియవనడంలో సందేహం లేదు.

కుక్కకాటు సర్వసాధారణమే అయినా కుక్కకాటుకు చికిత్స మాత్రం అసాధారణంగా తయారైంది. కుక్కలు ఏ కాలంలో ఎక్కువగా కరుస్తాయి? కుక్కకాటు ప్రాణాంతకమైనదా? కుక్క కరిస్తే ఏం చేయాలి? అన్న విషయాల గురించి తెలుసుకుంటే రాబిస్ వ్యాధి నుంచి రక్షణ పొందవచ్చు.

కుక్కకాటునే వైద్యులు 'రాబిస్ వ్యాధి' అని పిలుస్తుంటారు. మనదేశంలో జనాబా పెరుగుదలకు ధీటుగా కుక్కల పెరుగుదల కూడా ఉండడంతో కుక్కకాటు సర్వసాధారణమయింది.

బహు ప్రాణాంతక వ్యాధులలో కుక్కకాటు లేదా 'రాబిస్' ఒకటి. 'రాబిస్ వ్యాధి'కి గురై ప్రపంచంలో కేవలం నలుగురంటే నలుగురే బ్రతికి బట్ట కట్టారంటే ఈ వ్యాధి ఎంత ప్రమాదకరమైనదో గమనించవచ్చు.

వేసవి కాలంలో ఎండ వేడిమికి కుక్కలు అతి కోపంగా ఉంటాయి. దీనికితోడు ప్రజలు రాత్రిళ్లు ఎక్కువగా తిరుగుతూ ఉండడంతో ఈ కాలంలోనే కుక్కకాట్లు ఎక్కువగా జరుగుతుంటాయి.

కుక్క కరిచిన పది రోజుల నుండి తొంభై రోజుల లోపు రాబిస్ వ్యాధి వచ్చే అవకాశముంది. ఈ వ్యాధి వచ్చిన వ్యక్తి నీళ్ల శబ్దం విన్నా నీళ్లు చూసినా విపరీతమైన భయానికి గురవుతాడని, దాహం వేసినా నీళ్లు తాగడని, జ్వరం, గొంతునొప్పి, ఊపిరి పీల్చడంలో ఇబ్బంది ఈ వ్యాధి లక్షణాలని వైద్యులు చెబుతున్నారు. రాబిస్ వ్యాధి సోకిన వ్యక్తి ఎదుటి వారిని గిల్లినా, కొరికినా కూడా ఈ వ్యాధి సోకే ప్రమాదముంది.

కుక్క కరిస్తే సాధారణంగా ప్రజలు నిర్లక్ష్యం చేస్తుంటారని, అయితే ఈ నిర్లక్ష్యమే ప్రాణాంతకంగా పరిణమిస్తుందని, పిచ్చికుక్క కరిస్తే అది కరిచిన పది రోజులలోనే మరణిస్తుందని, దాన్ని కుక్కకాటుకు గురైన వ్యక్తి గమనించాలని రాబిస్ వ్యాధి నిపుణులు చెబుతున్నారు.

కరచిన కుక్క మరణించినా, తెలియని ఊరకుక్క కరచినా పధ్నాలుగు 'యాంటీ రాబిస్' ఇంజక్షన్లు, పెంపుడు కుక్క కరిస్తే ముందుజాగ్రత్త చర్యగా ఏడు ఇంజక్షన్లు తీసుకోవాలని, ఇలా తీసుకుంటే ప్రాణాపాయం తప్పుతుందని డాక్టర్లు చెబుతున్నారు. రోగికి రాబిస్ వ్యాధి రాకముందే సరైన చికిత్స జరగాలని, వ్యాధి సోకితే ఆ మనిషి బ్రతికే దారి లేదని చెబుతున్నారు.

కుక్క కరచిన వెంటనే ప్రాథమిక చికిత్సగా సబ్బునీళ్లతో శుభ్రంగా గాయం కడిగి యాంటీసెప్టిక్ ఆయింట్‌మెంట్ వాడి, టి.టి. ఇంజక్షన్ తీసుకుని ఆ తర్వాత ఆస్పత్రికి వెళ్లి యాంటీ రాబిస్ వాక్సిన్ తీసుకోవాలని డాక్టర్లు సలహా ఇస్తున్నారు.

కుక్క కరచిన గాయానికి పట్టీ కట్టరాదని, దానిని గాలికి వదలాలని కూడా వారు సలహా ఇస్తున్నారు.

కుక్కల పెంపకందార్లు ఆరు మాసాలకోసారి యాంటీ రాబిస్ వాక్సిన్ కుక్కలకు ఇప్పిస్తే రాబిస్ వ్యాధి అరికట్టవచ్చునని, కుక్కకాటు ప్రాణాంతకమైనదని, నిర్లక్ష్యం చేయడం ప్రాణాలకే ముప్పు అన్న సంగతి సామాన్యులకు తెలియకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఈ వ్యాధితో మృతి చెందుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు.

కుక్కకాటు తీవ్రతను ప్రజలకు తెలియజెప్పడానికి ఈమధ్య కాలంలో రాబీవూర్ ఇన్ఫర్మేషన్ సర్వీసు వంటి సంస్థలు పత్రికలలో విస్తృతంగా ప్రకటనలు ఇస్తూ ప్రజలను విజ్ఞానవంతులను చేయడానికి ప్రయత్నించడం హర్షణీయం.

సి. హెచ్.వి.